ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

యువజనాభ్యుదయము, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ - తేదీ. 28.9.2019 న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శ్రీగుర్రం జాషువా గారి జయంతి **- మరియు** నలుగురు లబ్ధ ప్రతిష్ఠలైన సాహిత్యకారులకు **నగదు పురస్కారం -** ఉత్తర్వులు - జారీచేయడమైనది.

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (సా.& స) శాఖ

జీ. వో. ఆర్. టి సంఖ్య.282 తేది27.09.2019 .

క్రింది వాటిని పరిశీలించండి

1. ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి వారి లేఖ సంఖ్య. ఎ2/1349/2019, తేది. 19.09.2019.
2. శ్రీ గుర్రం జాషువా అవార్డ్ కమిటీ వారి నిర్ణయాలు తేది. 23.09.2019.

ఉత్తర్వు:

సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సమన్వయకర్తగా స్వర్గీయ మహాకవి గుర్రం జాషువా జయంతి జరుపు టకు శ్రీ గుర్రం జాషువా అవార్డ్ కమిటీని తేదీ 23.09.2019న ఈ క్రింద సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడమైనది

1. ఆచార్య శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు.
2. శ్రీ. పీ. శ్రీనివాసులు సంయుక్త కార్యదర్శి, యువజన అభ్యుదయ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ సచివాలయం
3. శ్రీ. వై. జగన్ మోహన్ రావు, సహాయ సంచాలకులు ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి
4. శ్రీమతి లక్ష్మీ కుమారి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి

3. మహాకవి శ్రీ గుర్రం జాషువా గారు జయంతి సందర్భముగా వారి భావజాలాన్ని అనుసరిస్తూ రచనలు చేస్తున్న ఈ క్రింది నలుగురు లబ్ధ ప్రతిష్ఠలైన సాహిత్యకారులకు లక్ష రూపాయలు నగదు పురస్కారం ఇవ్వడానికి నిర్ణయిండమైనది.

అ) డా . కత్తి పద్మారావు గారు

ఆ) శ్రీ మతి బోయి హైమవతి గారు

ఇ) ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి గారు

ఈ) ఆచార్య చందూ సుబ్బారావు గారు

4. ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ వారు ఈ విషయంపై తగిన చర్య తీసుకోవలసినదిగా ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరుమీదుగా జారీ చేయడమైనది.)

జె. ఎస్ .వి. ప్రసాద్

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (I/C)

ప్రతి:-

ముఖ్య కార్యనిర్వహణాధికారి,

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ.

పురస్కారాల గ్రహీతలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ ,

వ్యక్తిగత కార్యాదర్శి , భాషా సాంస్కృతిక మాత్యులు ,

ముఖ్యమంత్రి గారి వ్యక్తిగత కార్యాదర్శి,

వ్యక్తిగత కార్యాదర్శి, ముఖ్య కార్యదర్శి (సాంస్కృతిక శాఖ**).**

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి